# MEET THE CEO

## 31st October, 2019

## Organized by: Department of MBA




**Mr. Jayesh Shah, Director TWILLS, Vijayawada at Meet the CEO Programme**




**Felicitation to the Resource Person Mr. Jayesh Shah**

# NEWSPAPER CLIPPINGS

## లక్ష్యంపై గురిపెడితే విజయం తథ్యం

విజయవాడ పశ్చిమ, నవంబర్ 2: విద్యార్థులు తమ లక్ష్యాలపై గురిపెట్టి పట్టుదలతో ముందుకు సాగితే విజయం తథ్యమని ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ ట్వీల్స్ డైరెక్టర్ జయేష్ షా అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో మీట్ ది సీఈవో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జయేష్ షా మాట్లాడుతూ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగటానికి ప్రయత్నించాలని సూచించారు. వ్యాపార రంగంలో రాణించేందుకు గమ్యాన్ని సరైన రీతిలో నిర్దేశించుకోవటమే తొలిమెట్టుగా తెలిపారు. ట్వీల్స్ కార్పొరేట్ హెడ్ ఆకాష్ జోషి మాట్లాడుతూ యువత ఏదైనా సాధించగలరన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థులు వారి రంగంలో విజయాలను అందుకునేందుకు ప్రముఖులను ఆహ్వానించి స్ఫూర్తినిచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సంధానకర్తగా కమిటీ సభ్యులు రాఘవయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఈ వరప్రసాద్, పీజీ డైరెక్టర్ ఎస్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



మీట్ ది సీఈవో కార్యక్రమంలో మాట్లాడుతున్న జయేష్ షా

***ANDHRA BHOOMI***

## లక్ష్యంపై పట్టుదల ఉంటే విజయం తథ్యం

» ట్వీల్స్ డైరెక్టర్ జయేష్ షా

**వన్‌టౌన్, నవంబరు 2 :** విద్యార్థులు తమ లక్ష్యాలపై పట్టుదలతో ముందుకు సాగితే విజయం తథ్యమని ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ ట్వీల్స్ డైరెక్టర్ జయేష్ షా అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో శనివారం 'మీట్ ది సీఈవో' కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జయేష్ షా మాట్లాడుతూ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగటానికి ప్రయత్నించాలన్నారు. వ్యాపార రంగంలో రాణించేందుకు సరైన రీతిలో గమ్యాన్ని నిర్దేశించుకోవటమే తొలిమెట్టుగా పేర్కొన్నారు. ప్రధానంగా వినియోగదారుల అభిరుచితోపాటుగా ఆయా ప్రాంతాల స్థానిక పరిస్థితులను అవగాహన చేసుకొని సృజనాత్మకంగా తమ ఉత్పత్తులను తీసుకు వచ్చినప్పుడు తప్పకుండా పారిశ్రామిక రంగంలో విజయాలను అందుకోవచ్చన్నారు. ఆ దిశగా ఉన్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. ట్వీల్స్ కార్పొరేట్ హెడ్ ఆకాష్ జోషి మాట్లాడుతూ యువత ఏదైనా సాధించగలదన్నారు. అయితే నిర్దేశించుకున్న రంగంపై పూర్తిస్థాయిలో దృష్టి పెడితే సాధించలేనిదంటూ ఏమీ ఉండదన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్, పీజీ డైరెక్టర్ ఎస్.వెంకటేష్, విభాగాధిపతి మజరున్నీసా, సంధానకర్తగా కమిటీ సభ్యులు రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జయేష్ షా. హాజరైన విద్యార్థులు

ఆంధ్రజ్యోతి ABN Sun, 03 November 2019
https://epaper.andhrajyothy.com/c/45358531

ఈనాడు
epaper.eenadu.net

## యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ ట్వీల్స్ డైరెక్టర్ జయేష్‌షా అన్నారు. కేబీఎన్ కళాశాల స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ముఖాముఖి కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేసి పారిశ్రామిక రంగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి ఆకాష్‌జోషి, ప్రిన్సిపల్ వి.నారాయణరావు, అధ్యాపకులు రాఘవయ్య, వరప్రసాద్, వెంకటేష్, మజరున్నీసా తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

# లక్ష్యంపై పట్టుదల ఉంటే విజయం తథ్యం




మాట్లాడుతున్న ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ ట్విల్స్ డైరెక్టర్ జయేష్‌షా

**ప్రజాశక్తి - వన్‌టౌన్**

విద్యార్థులు తమ లక్ష్యాలపై పట్టుదలతో ముందుకు సాగితే విజయం తథ్యమని ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ ట్విల్స్ డైరెక్టర్ జయేష్‌షా అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో మీట్ ది సీఈవో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జయేష్‌షా మాట్లాడుతూ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగటానికి ప్రయత్నించాలన్నారు. వ్యాపార రంగంలో రాణించేందుకు గమ్యాన్ని సరైన రీతిలో నిర్దేశించుకోవటమే తొలిమెట్టుగా పేర్కొన్నారు. సరైన అవగాహనతో ముందుకు సాగటం ద్వారా విజయాలను త్వరగా అందుకోవచ్చన్నారు. ప్రధానంగా వినియోగదారుల అభిరుచితో పాటు ఆయా ప్రాంతా స్థానిక పరిస్థితులను అవగాహన చేసుకొని సృజనాత్మకంగా తమ ఉత్పత్తులను తీసుకొచ్చినప్పుడు తప్పకుండా పారిశ్రామిక రంగంలో విజయాలను అందుకోవచ్చన్నారు. ఆ దిశగా ఉన్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాని సూచించారు. తాము ట్విల్స్ సంస్థ ఏర్పాటు చేసినప్పుడు ప్రస్తుతం ఉన్న సదుపాయాలు ఏమిలేవన్నారు. ప్రస్తుతం తమ సంస్థ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందన్నారు. ట్విల్స్ కార్పొరేట్ హెడ్ ఆకాష్‌జోషి మాట్లాడుతూ యువత ఏదైనా సాధించగలదన్నారు. అయితే నిర్దేశించుకున్న రంగంపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టాలన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. వినూత్నరీతిలో ఆలోచించటంతో పాటు వినియోగదారుల అభిరుచులను సంతృప్తి పరిచే ఉత్పత్తులు మార్కెట్‌లో మంచి విజయం సాధిస్తాయన్నారు. ట్విల్స్ సంస్థ ఉత్పత్తులు ఇతర బహుళజాతి సంస్థల ఉత్పత్తుల కన్నా రాష్ట్రంలో రెండు రెట్లు అధికంగా విక్రయాలు ఉన్నాయని వివరించారు. దానికి ప్రధాన కారణంగా స్థానిక ప్రజల అభిరుచులకు అనుగుణంగా తమ ఉత్పత్తులు ఉండటమేనన్నారు. అదేరీతిలో యువత తమ పారిశ్రామిక రంగంలోనూ అడుగులు వేయాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు వారి వారి రంగంలో విజయాలను అందుకునేందుకు ప్రముఖులను ఆహ్వానించి స్ఫూర్తినిచ్చే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంధానకర్తగా కమిటీ సభ్యులు రాఘవయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఇ.వరప్రసాద్, పిజి డైరెక్టర్ ఎస్. వెంకటేష్, విభాగాధిపతి మజరున్నీసా, తదితరులు పాల్గొన్నారు.

Sun, 03 November 2019
epaper.prajasakti.com/c/45359384

## విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

వన్‌టౌన్: మేనేజమెంట్ విద్యార్థులు ప్రతి ఒక్కరూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ ట్విల్స్ డైరెక్టర్ జయేష్‌షా అన్నారు. కేబీఎన్ కళాశాల స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో మీట్ ది సీఈఓ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జయేష్‌షా మాట్లాడుతూ విద్యార్థులు వ్యాపార రంగంలో రాణించేందుకు గమ్యాన్ని సరైన రీతిలో నిర్దేశించుకోవడమే తొలిమెట్టుగా పేర్కొన్నారు. సరైన అవగాహనతో ముందుకు సాగటం ద్వారా విజయాలను త్వరగా అందుకోవచ్చన్నారు. తాము ట్విల్స్ సంస్థ ఏర్పాటు చేసినప్పుడు ప్రస్తుతం ఉన్న సదుపాయాలు ఏమిలేవన్నారు. ట్విల్స్ కార్పొరేట్ హెడ్ ఆకాష్‌జోషి మాట్లాడుతూ యువత ఏదైనా సాధించగలదన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు వారివారి రంగంలో విజయాలను అందుకునేందుకు ప్రముఖులను ఆహ్వానించి స్ఫూర్తినిచ్చే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కమిటీ సభ్యులు రాఘవయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్, పీజీ డైరెక్టర్ ఎస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
Sun, 03 November 2019
https://epaper.sakshi.com/c/45

# MEET THE CEO

## 31st October, 2019

## Organized by: Department of MBA

## REPORT

Mr Jayesh Shah, Director TWILLS, Vijayawada has guided the students regarding entrepreneurship and qualities of new entrepreneur. He suggested the students on how to face the competition in the present scenario. He shared his experiences on how he established the firm and how he managed to take the business across in building up the borders. He highlighted that the Corporator are the key role players in promoting social responsibility and the nation.

He suggested the students, on the requirements need to be start a business?

- Practical experience/to conduct market survey
- To gain knowledge on particular idea
- To develop potentiality/capability/capacity
- Sources of investment
- Hard work
- Innovation
- Creativity

He explained about Indian market and its vast potential for development. And explained the tire system in cities in India and explain the importance of 3 tire cities in the economic development. Finally he enlightened and motivated the students in setting up tier goals and achieving them by his inspirational life story. He interacted with the students and answered the questioned posed by them.